తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
09 జనవరి 2026
పేజీలు : 8
Follow :



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ్ మహమ్మద్..



**మునగాల, జనవరి8,(జనంసాక్షి):** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ మహమ్మద్, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞా హై స్కూల్ నందు జాతీయ రోడ్డు భద్రత మాసత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమా నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ, ప్రతినిత్యం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు మరియు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ విలువైన తమ ప్రాణాలను పోగొట్టుకోవటమే కాకుండా తమను నమ్ముకున్న తమ కుటుంబాల భవిష్యత్తును కూడా నాశనం చేస్తున్నారని, అదేవిధంగా ఎంతోమంది వివిధ ప్రమాదాలలో అంగవైకల్యానికి గురై జీవితాంతం నరక యాతన అనుభవిస్తూ వారి కుటుంబాలను పోషించుకోవడానికి కూడా సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపరిస్తుందని, కావున పాఠశాల దశ నుండి విద్యార్థులు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు తెలిపారు, అదేవిధంగా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు తమ ఇంటి వద్ద తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత చర్యల గురించి, తెలియజేయాలని వారు తెలిపారు, ప్రధానంగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ సీటు బెల్టు ధరించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, కావున ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, హెల్మెట్ ,సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వారు తెలిపారు, అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, నూ ప్రజ్ఞా హైస్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

## రాంరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ లఫంగినర్సింహా ఆధ్వర్యంలో



**మర్రిగూడ, జనవరి 8 (జనంసాక్షి)** రాంరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ లఫంగినర్సింహా ఆధ్వర్యంలో మాల్ పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో గురువారము వైద్య శిబిరమును నిర్వహించారు.ఈ క్యాంపులో మహిళలకు, గర్భిణీలకు, పెద్దలకు, పిల్లలకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్లు కోరారు.ఈ సందర్భంగా లఫంగినర్సింహా మాట్లాడుతూ గ్రామంలో లోని ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగంపరచుకొని గ్రామ ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండాలనీ కోరారు. అత్యవసర సేవలందించడానికి అంబులెన్స్ సౌకర్యాలు కూడా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్నారని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హాస్పిటల్ వైద్యులు,ఉప సర్పంచ్ పొగాకు సైదులు, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీల అభివృద్ధి

# కేంద్రం తోనే సాధ్యం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

**భువనగిరి, జనవరి 08 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణ న్యూ వివేరా హోటల్ వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి ఎన్ రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ సమక్షాన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, పలువురు నాయకుల సమక్షాన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ నల్ల మాస సుమా వెంకటేష్ ఆధ్వర్యంలో మిగతా 2లో

## చిలుకూరు ఉన్నత పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ డిస్పెన్సర్ బహుకరణ

**చిలుకూరు,జనవరి 08(జనంసాక్షి):** మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఖంఅూ చైర్మన్ అలసకాని జనార్ధన్ కుమార్తె మానస గారు పన్నెండు వేల రూపాయల విలువ కలిగిన ప్యూరిఫైడ్ వాటర్ డిస్పెన్సర్ ను గ్రామ నూతన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య గార్ల చేతుల మీదుగా పాఠశాలకు అందించారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు ఎంతో అవసరమైన ప్యూరిఫైడ్ వాటర్ డిస్పెన్సర్ ను అలసకాని జనార్ధన్ కుమార్తె మానస దాతృత్వ స్వభావంతో అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు

- బొమ్మనపల్లి జడ్పీహెచ్ఎస్ లో ఎంఈఓ విచారణ
- విద్యార్థుల పొట్ట కొడుతున్న మధ్యాహ్నం భోజన పథకం
- వంట రూములో ఒక క్వింట 17 కేజీలు బియ్యం స్వాధీనం
- స్కావెంజర్ ను తొలగించాలని విద్యార్థుల డిమాండ్





**టేకులపల్లి,జనవరి 8(జనంసాక్షి):** 'బొమ్మనపల్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో అవకతవకలు' విద్యార్థుల పొట్టగొడుతున్న వైనం,గత పదిహేళ్ళుగా వంట మనిషిదే ఇష్టారాజ్యం, విద్యార్థుల వెల్లడితో బాగోతం బట్టబయలు 'అనే శీర్షిక గురువారం ప్రచురితం కావడంతో అధికారులు వెంటనే స్పందించారు. బొమ్మనపల్లి జడ్పీ హెచ్ ఎస్ లో డీఈఓ ఆదేశాల మేరకు స్థానిక ఎంఈఓ అజ్మీర జగన్ గురువారం విచారణ చేపట్టారు. విచారణ కంటే ముందు స్కావెంజర్ వండిన వంటను 10వ తరగతి విద్యార్థులు భోజనం చేయమని, ఆమెను తొలగించాలని పట్టుబట్టారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, బెదిరింపులకు గురి చేస్తున్నారని విద్యార్థులు వెల్లడించడం విశేషం. అనంతరం ఎంఈఓ చేపట్టిన విచారణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ తో పాటు, స్టాఫ్, స్కావెంజర్ తో జరుగుతున్న పరిణామాలపై వివరాలను సేకరించి విచారించారు. వంట రూము తాళాలను హెచ్ఎం స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఇకపై కచ్చితంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన అందించాలని ఆదేశించారు. వంట ఒక్కరే చేస్తూ మరో ఇద్దరు పనిచేస్తున్నట్లుగా చూపించడం పట్ల ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

## చండూరులో పిచ్చి కుక్కల

# బీభత్సం..

- నిద్ర మత్తులో మున్సిపల్ అధికారులు!
- పిచ్చి కుక్క దాడిలో 12 మందికి గాయాలు
- చికిత్స కోసం 10 మందిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- భయంతో వణికిపోతున్న మున్సిపల్ ప్రజలు

**చండూరు జనవరి 8 (జనంసాక్షి)**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో పిచ్చి కుక్కల స్వైర విహారం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. మున్సిపాలిటీ లోని 2వ, 8వ వార్డుల్లో విపరీతంగా పెరిగిన మిగతా 2లో



# ఇద్దరు" ఉన్నత స్థాయి ఉద్యోగుల ఆత్మీయ స్నేహబంధం

- ఒకరు డి ఎస్ పి - మరొకరు ఎం పీ ఓ దారులు వేరైనా చెరగని స్నేహబంధం
- జాతీయ కబడ్డీ క్రీడల పోటీల్లో ఇద్దరి స్నేహితుల ఆత్మీయ క్షణాలు



**పినపాక, జనవరి 08 (జనంసాక్షి):** విద్యార్థి దశలో ఉస్మానియా యూనివర్సిటీలో మొదలైన స్నేహం? కాలంతో పాటు వృత్తులు మారినా, బాధ్యతలు పెరిగినా, ఆ అనుబంధానికి మాత్రం ఎలాంటి దూరం పడలేదు. ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఇద్దరు స్నేహితులు సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆత్మీయ క్షణాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిరునవ్వుతో ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ, పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. "కాలం మారినా మన స్నేహం మారలేదు" అని ఒకరు భావోద్వేగంగా అన్నారు. మరో స్నేహితుడు స్పందిస్తూ, "మన ప్రయాణాలు వేర్వేరు అయినా గమ్యం మాత్రం స్నేహమే" అని చెప్పారు. ఉద్యోగ బాధ్యతల మధ్యనైనా స్నేహానికి సమయం కేటాయించాలన్న సందేశాన్ని ఈ కలయిక ఇచ్చింది. "విజయం మనను పెద్దవాళ్లను చేసింది కానీ, స్నేహమే మనను మనుషుల్ని చేసింది" అంటూ వారు నవ్వుతూ పేర్కొన్నారు. ఈ ఆత్మీయ భేటీ చూసిన వారు, "ఇలాంటి స్నేహాలు అరుదు? ఇదే జీవితానికి నిజమైన సంపద" అంటూ అభినందించారు. నిజమైన స్నేహం పదవులు, హోదాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఈ కలయిక, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. వారిలో ఒకరు మణుగూరు డి.ఎస్.పి వంగా రవీందర్ రెడ్డి కాగా మరొకరు పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తమ బాధ్యతలను ప్రస్తుతం వారి స్థానాల్లో నిర్వహిస్తున్నారు. ఈ అపురూప దృశ్యాన్ని చూసిన ప్రతి ఒక్కరు కూడా వీరి స్నేహం ఇలాగే కలకాలం కొనసాగాలని కోరుకున్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధి కేంద్రం తోనే సాధ్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు

కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు బూత్ అధ్యక్షునిగా పనిచేస్తున్న కారు పాటి రాజు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర బిజెపి కి ఆకర్షితుడై రానున్న రోజులలో భువనగిరి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకునే దిశగా పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి రవీందర్, చంద మ హేందర్, సుర్వి శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, అశోక్, పట్నం కపిల్, కలకొండ రాము, గాయపాక పృథ్వీ, ఏర్పుల శివ, కానుకుంట్ల రమేష్, కట్టమోజు ఉషా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కేశ్య తండ గ్రామంలో సర్పంచ్ రామా వత్ రాజు నాయక్ గ్రామపంచాయతీ పరిశుభ్రత దృష్ట్యా గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు నిత్యవసరమయ్యే పనిముట్లు పారలు, టెంకలు, చీపుర్లు, బ్లౌజు, జాకెట్లు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు విధిగా ప్రతిరోజు వీధులను శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగే విదంగా చూడాలని విధిలైట్ల పర్యవేక్షణ ప్రతిరోజు క్రమం తప్పకుండ చూడాల న్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే పనుల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి

## రోసిరెడ్డి దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపహాడ్ జనవరి 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం రెడ్డిపాలెం గ్రామంలో ఎడమకంటి రోసిరెడ్డి దశదిన కర్మలకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరై ఆయనకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీ సీతారామచంద్రస్వాములవారి ట్రస్ట్ బోర్డు కమిటీ మాజీ సభ్యులు యడమకంటి రోసిరెడ్డి ఇటీవల పరమపదించిగా నేడు వారి స్వగ్రామమైన రెడ్డిపాలెం పరిధిలోని వారి వ్యవసాయక్షేత్రంలో నిర్వహించిన దశదినకర్మల కార్యక్రమానికి బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.

## ప్రమాద వశాత్తు చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి



**పెన్ పహాడ్, జనవరి 08 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెన్ పహాడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసరి కోటయ్య (52) స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తూ ఉదయం పాఠశాలను శు భ్రపరిచి అనంతరం మండలంలోని మాచారం ఎస్సి కాలనిలో చెట్టు కోయడానికి కూలికి వెళ్లి చెట్టు కోస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు చెట్టుపై నుండి క్రింద పడిపోయాడు దింతో తలకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రి తరలించగా డాక్టర్ల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు మృతునికి భార్య విజయ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు... కోటయ్య మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, స్థానిక సర్పంచ్ ఒగ్గు రవిగ్ర్యాం తిని వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు కోట మంచితనాన్ని తలుచుకొని బాదతప్త హృదయంతో నివాళులర్పించారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు...



## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మానం..!

పి.వి.పల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో చంద్రమౌళి, స్థానిక తహసిల్దార్ జయశ్రీ,మండల విద్యాధికారి వెంకటయ్య పలు గ్రామాల సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

జనంసాక్షి, పి.వి.పల్లి



## జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వంట గదిలో ఒక క్వింట 17 కేజీల బియ్యం నిల్వ ఉండడంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విచారణ జరిపి పంచినామా నిర్వహించి, బియ్యం బ్యాగులను సీజ్ చేసి స్థానిక రేషన్ డీలర్ గుగులోతు హేమ చందర్ కు రేషన్ షాప్ కు తరలించారు. సివిల్ సప్లై అధికారులతో సంప్రదించి కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

**మధ్యాహ్నం భోజనం పై సమగ్ర విచారణ జరపాలి**

**ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్**

బొమ్మనపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించకపోగా, సక్రమంగా మెనూని పాటించకుండా, వారానికి మూడు రోజులు పెట్టాల్సిన కోడిగుడ్లు పెట్టకపోవడం జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కాళంగి హరికృష్ణ, అభిమన్యులు డిమాండ్ చేశారు.



## ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**సూర్యాపేట(జనంసాక్షి):** సంగీతమే పరబ్రహ్మ స్వరూపమని నిరూపించిన మహనీయుడు త్యాగరాజ స్వామి వారు అని సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు.బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్లో సుధా బ్యాంకు 26వ వార్షికోత్సవం సందర్భంగా త్యాగరాజ 23వ ఆరాధనోత్సవాలు ప్రారంభించి మాట్లాడారు. సంగీత త్రిమూర్తులలో ఒకరైన త్యాగరాజ జీవితం ఆదర్శనీయమన్నారు. శ్రీసీతారామునిపై అపార భక్తి, సంగీతంతో దైవాన్ని చేరవచ్చని నిరూపించిన గొప్ప వాగ్గేయ కారుడని కొనియాడారు. సంగీతమే దైవంగా భావించి వేలాది కీర్తలను రచించి సంగీత ప్రపంచానికి మార్గానిర్దేశకం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాదవపెద్ది సురేష్‌ను ఘనంగా సన్మానించారు. శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి ఎస్సీ కౌశిక్ కళ్యాణ్ బృందం చే పాడిన గాత్ర కచేరి పలువురిని ఆకట్టుకుంది.మారుతి విద్యాసంస్థల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.అంతకు ముందు సుధా బ్యాంకు నుంచి త్యాగరాజ స్వామి వారి చిత్రపటంకు నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పులగం చిన్నారాయణ, వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ , పానుగోటి నిర్మల, సందీప్,సుజాత ,భోనగిరి భాస్కర్, అప్పం శ్రీనివాస్, శారద,పెద్దిరెడ్డి రాజా, పటేల్ నర్సింహారెడ్డి, శ్రవణ్ ,బొలిశెట్టి మధు, వెంకట్ రెడ్డి, తోట శ్యాంప్రసాద్, అంజన్ ప్రసాద్, మిర్యాల సుధాకర్,రాచకొండ శ్రీను, కొత్త ఆంజనేయులు,గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిఎంజెజెబివై క్లెయిమ్ చెక్కుల పంపిణీ చేస్తున్న టిజి బ్యాంక్ అధికారులు

చిలుకూరు,జనవరి 08(జనంసాక్షి): ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ఖఒఏఏఃఙ) కింద క్లెయిమ్ చెక్కులను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చిలుకూరు శాఖ వారు ఆర్లెగూడెం గ్రామంలో ప్రయోజనదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఎల్డిఎమ్ వెంకటనాగ ప్రసాద్, చిలుకూరు బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్యులకు సైతం జీవిత భీమా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనను 2015 లోనే ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి సభ్యునికి మరణం సంభవించిన సందర్భంలో రూ.2 లక్షల బీమా లాభాలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందించేటువంటి ఖఒఃఙ, ఖఒఏఏఃఙ ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మృత్యువాత పడ్డ ఖాతాదారుల కుటుంబ సభ్యులు కన్నెకంటి సైదులు, ముదిగొండ సతీష్, షేక్ సలీం పాషా లకు మూడు బీమా క్లెయిమ్ చెక్కులను బ్యాంకు అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సమత, ఎపిఎమ్ వీరబాబు, పంచాయితి కార్యదర్శి ప్రభాకర్, సిఫెఎల్ కౌన్సిలర్లు, వివోఎ శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ



సూర్యాపేట (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేసే ఆ పార్టీ ఆశావాహుల నుండి దరఖాస్తులను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, సాయి నేత గురువారం స్వీకరించారు.వివిధ వార్డుల నుంచి దరఖాస్తులను అందించారు మొరిగల ఉపేందర్ గౌడ్, మొరిగల నాగలక్ష్మి, అయితగాని సైదులు, వేదాసు జనార్ధన్,వద్దేపల్లి అశోక్,కుంభం రాజేందర్, ఉపేందర్ రెడ్డి,పోలగాని బాలుగౌడ్ తదితరులు దరఖాస్తులను అందించారు.ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పార్టీ నాయకులు అబ్దుల్ రహీం, చింతమల్ల రమేష్, రావుల రాంబాబు, రుద్రంగి రవి, సిరివెళ్ల శబరి తదితరులు పాల్గొన్నారు.

### మూరగుండ్ల చంద్రయ్య మృతి
## బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు
### సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్



నూతనకల్ జనవరి 8(జనంసాక్షి) మండల పరిధిలోని నూతనకల్ ఆవాస ప్రాంతమైన రామలింగాపురం గ్రామానికి చెందిన మూరగుండ్ల పెద్ద చంద్రయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. ఆయన గురువారం చంద్రయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు చంద్రయ్య కుటుంబం మొదటి నుంచి బిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను వారి కుమారుడు మూరగుండ్ల సైదులుకి ధైర్యం చెబుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సంగినేని సురేందర్, ఉప్పుల వీరస్వామి, గోవర్ధన్ బిఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, కరుణాకర్, యాదగిరి, సత్తిరెడ్డి సతీష్,రమేష్,మహేష్,కిరణ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



సూర్యాపేట (జనంసాక్షి): వాసవి క్లబ్ సూర్యాపేట, వాసవి ఎన్నారై క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 104 ఎ గవర్నర్ వీరవెల్లి సతీష్ అన్నారు.గురువారం రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద వాసవి క్లబ్, వాసవి ఎన్నారై క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు, వంటల పోటీల విజేతలకు గండూరి షాపింగ్ మాల్ తరపున గండూరి కృపాకర్ చీరలను బహుమతులుగా అందజేశారు.ముగ్గుల పోటీల విజేతలకు మణిముఖర జువెల్లర్స్ వారు బహుమతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రియ గోల్డ్ కంపెనీ వారు నూనె ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరవెల్లి సతీష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ లు సమాజసేవలో ముందు ఉంటాయని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, ఒరుగంటి సతీష్, మాశెట్టి నరేష్, కోశాధికారి మైనంపల్లి సతీష్, ఎన్నారై క్లబ్ అధ్యక్షకార్యదర్శులు దాచేపల్లి సత్యనారాయణ, ఇమ్మడి శ్రీనివాస్, కోశాధికారి చల్లా శ్రీనివాస్,ఐపిఈలు సింగిరికొండ రవీందర్, తోట శ్యామ్ ప్రసాద్, గుండా శ్రీదేవి, ఐపిసిలు కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్,చల్లా లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, వెంపటి శబరినాథ్, బిక్కుమళ్ల కృష్ణ, తల్లాడ సోమయ్య, క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్, ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, గుండా శ్రీధర్, చల్లా సత్యనారాయణ, యామా సంతోష్, జులకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో కేతపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం

నాంపల్లి మండలం (జనంసాక్షి) కేతేపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఉన్నటువంటి విద్యుత్ సమస్య ఉండగా ఈరోజు (08-01-2026) మన గ్రామంలో నూతన 25 కెవి ట్రాన్స్ఫార్మర్, మరియు 16 విద్యుత్ స్తంభాలతో పాటు నూతన లైన్ మార్గం, మరియు అంగన్వాడీ పాఠశాల వద్ద 15 కెవి ట్రాన్స్ఫార్మర్ ను 25 కెవి ట్రాన్స్ఫార్మర్ గా మార్పిడం జరిగింది. దానితోపాటు వ్యవసాయ భూములకు సరఫరా అయ్యే కరెంట్ స్థంభాల నుండి వెళ్ళే వైర్లు క్రిందికి ఉండగా ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో నూతనంగా 8 విద్యుత్ స్తంభాలు నాటి వాటిని సరి చేయడం జరిగింది. కేతేపల్లి గ్రామ విద్యుత్ సమస్య కొరత లేకుండా ప్రత్యేకంగా సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మరియు విద్యుత్ శాఖ అధికారులకు, కేతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని వడ్లకొండ రమేష్ యాదవ్ ప్రత్యేక చొరవతో మరమ్మతులు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే యాదయ్య, నూతన వార్డు మెంబర్లు, వడ్లకొండ ప్రవీణ్ యాదవ్, పల్లేటి కర్ణాకర్, కాశీ మల్ల జంగయ్య, రాజబోయిన రాజు, మాజీ ఉప సర్పంచ్ వడ్లకొండ శంకర్ యాదవ్, మరియు నాయకులు ఎడ్ల అంజయ్య, సోషల్ మీడియా దండిగా ఆంజనేయులు, వడ్లకొండ ప్రసాద్ యాదవ్, పల్లేటి క్రాంతి కుమార్, రాజబోయిన అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది పిల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జాస్ టాలెంటో ఫీయోస్టా ఉత్సహం

**అట్టహాసంగా ప్రారంభమైన జాస్ టాలెంటో ఫీయోస్టా ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులు విద్యార్థుల శక్తి నైపుణ్యాలను ప్రదర్శించే వేదిక అయిన జాస్ టాలెంట్ ఫియోస్టా ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మి**



భువనగిరి , జనవరి 08 (జనంసాక్షి) నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియోస్టా సుమంగళి ఫంక్షన్ హాల్ గురువారం రోజున అట్టహాసంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు విచ్చేసి తిలకించారు. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.



## అవంతిపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా:సర్పంచ్ వల్దాస్ సుజాత సురేష్



మిర్యాలగూడ, జనవరి 08,(జనంసాక్షి) సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ అభివృద్ధికి నడుం బిగించారు మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామ సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్. ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయల నిధులతో గ్రామ బొడ్రాయి దగ్గర సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయకుల సహకారంతో, అందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ముందుకు సాగుతామన్నారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోతె వెంకటయ్య, బొజ్జ వసంత, చెలిమెల్ల కవిత, వల్దాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో పిచ్చి కుక్కల బీభత్సం..



కుక్కల బెడద పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది. భయంతో వణికిపోతున్న ప్రజలు. గురువారం నాడు స్థానిక యూనియన్ బ్యాంకు, కస్తాల రోడ్డు సమీపంలో ఒక పిచ్చి కుక్క బీభత్సం సృష్టించి 12 మందిని గాయపరిచిన ఘటన. పట్టణంలోని ఇతర వార్డులలో కూడా పరిస్థితి దారుణంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం బ్యాంకు పనుల నిమిత్తం వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు, మరియు స్థానికులపై పిచ్చి కుక్క దాడి చేసింది. ఈ దాడిలో సుమారు 12 మంది గాయపడ్డారు. బాధితులను వెంటనే చండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి యాంటీ రేబిస్ వాక్సిన్ అందించారు. మెరుగైన చికిత్స కోసం 10 మందిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్య అధికారి మాస రాజు తెలిపారు. చివరికి స్థానికులే సాహసం చేసి ఆ పిచ్చి కుక్కను అంతం చేయాల్సి వచ్చింది. ఈ ఘటన జరిగినప్పటికీ మున్సిపల్ అధికారుల్లో చలనం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా చండూరు మున్సిపాలిటీలోని 2వ వార్డు మరియు 8వ వార్డులలో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. ఈ వార్డులలోని వీధుల్లో నడవాలంటేనే చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు భయపడిపోతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారుల వెంట పడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం:**

మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా... పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. 12 మంది ఆసుపత్రి పాలైన తర్వాత కూడా అధికారులు స్పందించకపోవడం వారి పనితీరు కు అద్దం పడుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే 2వ, 8వ వార్డులతో పాటు పట్టణవ్యాప్తంగా ఉన్న వీధి కుక్కలను అదుపు చేయాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చౌటుప్పల్ ,సంస్థాన్ నారాయణపురం, జనవరి 8 (జనంసాక్షి)**

ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన రాచకొండ ఫుడ్ కోర్ట్ హోటల్ ను గురువారం ఇ.ఎల్.వి. భాస్కర్, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామితో కలిసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాపార దృక్పథంతో పాటు సేవా భావంతో ప్రజలకు ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇ.ఎల్.వి. అశోక్, బండమీది కిరణ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామారావు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**మునగాల , జనవరి 8 (జనంసాక్షి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కొక్కిరేణి మాజీ సర్పంచ్ కామ్రేడ్ బహుదొడ్డి రామారావు ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం కొక్కిరేణి గ్రామంలో ఆయన 22వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయిధ రైతంగా పోరాటంలో తదనంతరం జరిగిన అనేక ఉద్యమాలో రామారావు పాత్ర మరువలేనిదని అన్నారు ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల్లోకి ఆకర్షితుడై విజయవాడలో తను చదువుని మధ్యలో వదిలేసి మునగాల పరగణ ప్రాంత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు ఆయన గొప్ప దాన గుణం అని ప్రతి పేద కుటుంబానికి కొక్కిరేణి గ్రామంలో సహాయం చేసిన గొప్ప నాయకుడని మేదరమెట్ల సీతారామయ్య కు చేదోడు వాదోడుగా ఉంటూ కార్యకర్తలను కాపాడడంలో రామారావు పాత్ర అద్వితమైనది అన్నారు




కొక్కిరేణిలో రామారావు ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా భోజనశాలగా మార్చేసి కార్యకర్తలకు రక్షణ కల్పించడంలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమానికి మంచి కృషి చేశారని వారు చెప్పారు ఈ లాంటి మహానుభావులు ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు గ్రామ సర్పంచ్ దాసరి శీను ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య గ్రామ మాజీ సర్పంచ్ రావు పేట వెంకన్న ,మాజీ ఉప సర్పంచ్ రావులపెంటబ్రహ్మం ములకలపల్లి సైదులు వార్డు మెంబర్లు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి ముంతా సైదులు డివైఎఫ్ఐ నాయకులు మామిడి గురుమూర్తి ములకలపల్లి నాగరాజు మామిడి కురుమూర్తి రావులపెంట అంజయ్య రావులపెంట సైదులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## టీఏఈఓ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట (జనంసాక్షి):**

తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీవో జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్, ఉమ్మడి నల్గొండ జిల్లా టీఏఈఓస్ జిల్లా అధ్యక్షులు జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఆ సంఘ జిల్లా అధ్యక్షులుగా పెద్దపంగ ప్రణయ్,జనరల్ సెక్రటరీగా ధరావత్ మనోజ్ కుమార్, ట్రేజరర్ గా షేక్ ముస్తఫా, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆతుకూరి ఉప్పయ్య,యూనియన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ వహీద్, సూర్యాపేట జిల్లా ఏఈవోలు పాల్గొన్నారు.

## చమురు నిల్వల కోసమే వెనిజులా అధ్యక్షుడిని బందించిన అమెరికా : సిపిఎం

### అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ సిపిఎం నిరసన

**రామన్నపేట, జనవరి 8 (జనంసాక్షి):**

వెనిజులా దేశం పై సామ్రాజ్యవాద అమెరికా ఆధిపత్యాన్ని ప్రజలంతా ముక్తకంఠంగా ఖండించాలని సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మధురో నీకోలాస్ అతని భార్యను అమెరికా దళాలు అక్రమంగా తమ దేశానికి తరలించి నిర్బంధించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుభాష్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనిజుల దేశంలో ఉన్న చమురు నిక్షేపాలపై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాడాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు,కల్లూరి నగేష్,మండల కమిటి సభ్యులు గొరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,నీల అయిలయ్య, వేముల సైదులు,ఆవనగంటి నగేష్,మేడి గణేష్,సర్పంచ్ గట్టు నర్సింహా,శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఉప సర్పంచ్ పావిరాల మత్స్యగిరి,మెట్టు శ్రవణ్ కుమార్,పల్లె సత్యం,ఆవనగంటి స్వామి, వెంకటేష్, మోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.



## స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవింద్ కిరణ్ కు అరుదైన గౌరవం మలేషియా పర్యటన

**దేవరకొండ, జనవరి 08 (జనం సాక్షి)**




స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్ కు మలేషియా పర్యటనతో పట్టాభిషేకం! కష్టేఫలి "కష్టానికి తగ్గ ప్రతిఫలం తప్పక లభిస్తుంది" అనే సామెతను నిజం చేశారు స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన నిబద్ధత మరియు నైపుణ్యం ఆదర్శప్రాయం. "చేసే పనిలో నిమగ్నమైతే, విజయం మన వెంటే" సాగినట్లు ఆయన ప్రయాణం నిరూపిస్తుంది. సంస్థ ఆయనను మలేషియా పర్యటనతో ఘనంగా సత్కరించడం తెలుగు వారిగా మనందరికీ గర్వకారణం. ఈ గుర్తింపు ఆయనకు మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జనవరి 9న మలేషియా లో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకుహాజరు కావాలని హైదరాబాద్ బ్రాంచ్ కి చెందిన గోవిందు కిరణ్ కి ఆహ్వానం అందింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ లో అత్యుత్తమ బిజినెస్ మరియు కస్టమర్స్ కు ఉత్తమ సర్వీస్ అందించినందుకు గాను గోవిందు కిరణ్ కి ఈ అవకాశం లభించినట్లు సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ యుగంధర్ మరియు బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## జీపు జాతాలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నాంపల్లి మండలం (జనంసాక్షి)**



ఈ నెల 9 నుండి 18 వరకు జీపు జాతాలను జయప్రదం చేయాలని నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల మండల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్స్, విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని, కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెడుతుందన్నారు. అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ అనుచట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు రైతు కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, జిపి కార్మికులు గాదెపాక రవితేజ, సిర్ర యాదయ్య, నాంపల్లి సత్తయ్య సైదులు వెంకటయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.





జనం సాక్షి. మహిళలకు అత్యంత ప్రీతి పాత్రమైనధనుర్మాసం సందర్భంగాపెనుబల్లి శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా గురువారం తెల్లవారుజామున రామాలయంలోజరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు.

గోదాదేవి అలంకరణలో మహిళా భక్తురాలు

# ఉపేందర్ మరణం ప్రజాపోరాటాలకు తీరని లోటు..

**❑సీపీఐ ఎంఎల్ ప్రజాపందా మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు..**

ఖమ్మం రూరల్, జనవరి 08:(జనం సాక్షి) మండలం లోని సీపీఐ ఎంఎల్ మాస్ట్ర లైన్జా పందా ఖమ్మం రూరల్ మండల కమిటీ సభ్యుడు తోకల ఉపేందర్ మరణం ప్రజా పోరాటాలకు తీరనిలోటని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎం.వెంకటాయ పాలెం గ్రామంలో తోకల ఉపేందర్ సంస్మరణ సభను స్థానిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గ్రామ కార్యదర్శి బాలిన యాదగిరి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిధిగా హాజరైన పోటు రంగారావు మాట్లాడుతూ... ఆది నుంచి కమ్యూనిస్ట్ విప్లవ పార్టీలు అనేక నిర్భంధాలను ఎదుర్కొంటూ వస్తున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రం లో పాలక ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సేవలో తరిస్తున్నాయని దుయ్యబట్టారు. వారి అరాచకాలను ప్రశ్నించే శక్తులపై అక్రమ కేసులు బనాయించడం, ఎంకౌంటర్ల పేరుతో హత్యలు చేయడం రివాజుగా మారిందని విమర్శించారు. ఇలాంటి నేపథ్యంలో అనేక నిర్భంధాలను ఎదుర్కొని విప్లవ పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను నమ్మి ఉద్యమాల్లో అంకిత



భావంతో పని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి పార్టీ ప్రయోజనాలే ముఖ్యంగా తోకల ఉపేందర్ కడవరకు పని చేశాడని, ఆయన ఆశయాలకు అనుగుణంగా మాస్ లైన్ శ్రేణులు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తొలుత పోటు రంగారావు పార్టీ నాయకులతో కలిసి ఉపేందర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమలో ఆపార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయి నాయకులు గుర్రం అచ్చయ్య, గోకినపల్లి వెంకటేశ్వరరావు, బందెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, కొయ్యల శ్రీనివాస్, కుర్ర వెంకన్న, రెంటాల యాదగిరి, యండపల్లి ఉపేందర్, ఎంవీ పాలెం గ్రామ సర్పంచ్ ఎగినాటి విజయ్ కుమార్, సీపీఐ జిల్లా నాయకుడు నాయకులు అజ్మీరా రామ్మూర్తి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రామగిరి వెంకన్న, తుమ్మల సురేష్, దొండేటి సత్యం, మందటి వెంకటరమణ, శీలం శ్రీనివాస్, మాస్ లైన్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు..



## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన

# స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జనవరి 8 (జనంసాక్షి):**
విద్యార్థులకు అందించే భోజనంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలను గురువారం వారు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు పట్టిక, స్టాక్ రూమ్, పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, విద్యార్థులకు భోజనం అందించే వంటశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, మెనూలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చలికాలంలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. వారివెంట తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ స్వర్ణలత, ఆర్ఐ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సరళ తదితరులు ఉన్నారు.

## జాగృతిలో ఇస్మాయిల్ కు స్టీరింగ్ కమిటీ పదవి హర్షం వ్యక్తం చేసిన చిరంజీవి

**నూతనకల్ జనవరి 8 (జనంసాక్షి)**



జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో త్వరలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కొత్త రాజకీయ పార్టీ కి ముగ్గురు తో కూడిన స్టీరింగ్ కమిటీ లో ముఖ్య నాయకులుగా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ ఎన్నిక కావడం పట్ల తెలంగాణ ఉద్యమ కవి గాయకులు అభ్యుదయ చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నూతనకల్ లో పుట్టి పెరిగి మండలంలో జర్నలిస్టుగా తన ప్రస్తావనమును ప్రారంభించి అంచలంచెలు ఎదుగుతూ నేడు రాష్ట్ర రాజకీయాలలో కీలక భూమిక పోషించే స్థాయికి ఎదగడం ఆదర్శనీయమన్నారు. జర్నలిస్టు ఉద్యమాలతో పాటుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఉద్యమ నాయకులలో సయ్యద్ ఇస్మాయిల్ అగ్రగన్యుడని కొనియాడారు. ఇస్మాయిల్ కి ఈ పదవి రావడం నూతనకల్ గ్రామంతో పాటు మండలానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో వారు ప్రజాసేవలో ముందుకు సాగుతూ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పశువులకు గోపాలమిత్ర ఫర్టిలిటీ క్యాంపు..

**బూర్గంపహాడ్ జనవరి 08 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మడలం మొరంపల్లి బంజర పశు వైద్యశాల పరిధిలోని గోపాలమిత్ర సెంటర్ ముసలమడుగు గ్రామంలో గురువారం ఫర్టిలిటీ క్యాంపు ను ప్రభుత్వ పశు వైద్యశాల, డి ఎల్ డి ఏ వైరా వారి సౌజన్యంతో పశువులలో వచ్చు గర్భకోషవాదులు, నివారణ చికిత్స సాధారణ వ్యాధులు చికిత్స, మేకలు, గొర్రెలు, కోళ్లకు నట్టల నివారణ మందులు వేయుటలో భాగంగా ఈ కార్యక్రమమును ఉదయం ఎనిమిది గంటలకు గ్రామ సర్పంచ్ పూనం సురేందర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పశు వైద్యాధికారి నిర్వహణలో 30 గేదెలకు సూడు పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు, సాధారణ వ్యాధులకు చికిత్స, 35 లేగదూడలకు, 120 శాల్తీల మేకలు గొర్రెలకు నట్టల నివారణ మందులు త్రాపించటం జరిగింది. సుమారు 300 కోళ్ల జబ్బులకు మందులు అందించారు. కార్యక్రమానంతరం డాక్టర్ రైతు సోదరులకు గొర్రెల యాజమాన్యానికి పాడి పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పశుశాల ప్రాముఖ్యత ప్రాముఖ్యత, జీవాల పెంపకంలో ఎదురయ్యే సమస్యల గురించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు శ్రీకాంత్, నరేష్, సిబ్బంది, డాక్టర్ రాజేందర్, సూపర్వైజర్ జకరయ్య, గోపాల మిత్రలు టి గోవిందరెడ్డి ( హ్యూమన్ రైట్స్), కిరణ్, నాగేశ్వరరావు, నాగరాజు, రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# బస్సులు ఆపాలని విద్యార్థుల రాస్తారోకో

**నేరేడుచర్ల జనవరి 8(జనంసాక్షి) :**
నేరేడుచర్ల బస్టాండ్ ఆవరణలో బస్సులు ఆపాలని కోరుతూ నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురు వారం బస్టాండ్ సమీపంలో రోడ్డుపై బైఠా యించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల గ్రామాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నామని కళాశాల సమీపంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మితమై ఉన్నప్పటికీ సూర్యాపేట కోదాడ మిర్యాలగూడ డిపోల నుండి తిరుగుతున్న బస్సులు బస్టాండ్ ప్రాంతంలో ఆపకపోవడంతో సెంటర్ దాక నడవాలంటే ఇబ్బందుల పాలు అవుతున్నామని తప్పనిసరిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర బస్టాండ్ లో బస్సులు ఆపి మా సమస్యలు పరిష్కరించాలని గతంలో అనేకసార్లు సూర్యాపేట, కోదాడ ,మిర్యాలగూడబస్ డిపో మేనేజర్లకు వినతి పత్రాలు అందించామని అయినప్పటికీ మా ప్రాంతంలో బస్సులు ఆపకపోవడంతో ఈ ధర్నాకు దిగవలసి వచ్చిందని విద్యార్థులు ఆందోళనతో చెప్పారు. ఇకనైనా బస్టాండ్ ప్రాంతంలో బస్సులు ఆపి మా విద్యార్థుల సమస్య పరిష్కరించాలని పలువురు విద్యార్థులు కోరారు.



# ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

**బూర్గంపహాడ్ జనవరి 08 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సోంపల్లి పంచాయతీ పరిధిలో బుడ్డగూడెం గ్రామంలో గురువారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించారు. బుడ్డగూడెం లో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం డివిజన్ ఇంజనీర్ కే జీవన్ కుమార్ హాజరయ్యారు. బుడ్డగూడెం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ఈరోజు ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండటం వల్ల దాన్ని వెంటనే ఎత్తులో అమర్చారు. ఒరిగిన పోల్ ని సరిచేసి అలాగే సర్వీస్ వైర్ల ను ఇంటి మీదన్న ఐరన్ రాడ్స్ కి కట్టి ఉన్న సర్వీసులు గుర్తించి వాటిని వెంటనే సరి చేసి సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏడిఈ లక్ష్మీ నరసింహారావు, సోంపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం కొత్త నాటకానికి తెరలేపిన భట్టి

- మధిర పట్టణం నాడు అభివృద్ధి..నేడు విధ్వంసం..
- డిప్యూటీ సీఎంగా ఉన్న భట్టి విక్రమార్క..ఈ రెండేళ్లలో తట్టెడు మట్టి అయిన ఎత్తాడ..?
- భట్టి విక్రమార్క వేసింది అభివృద్ధి కమిటీ కాదు.. కమిషన్ కొరకు వేసిన బుటకపు కమిటీ



**మధిర, జనవరి 08 (జనంసాక్షి):**
గత 10 ఏళ్లలో మధిర పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం అయ్యి రెండేళ్లయినప్పటికీ మధిర పట్టణంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో నేడు మధిర అభివృద్ధి గుర్తుకు వచ్చి.. కొత్త డ్రామాకు భట్టి విక్రమార్క తెరలేపాడు అని కమల్ రాజు దుయ్యబట్టారు. మధిర పట్టణ ప్రజలు విజ్ఞులని కాంగ్రెస్ పార్టీ చేసే డ్రామాలను గ్రహిస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయం అని ఆయన అన్నారు. అభివృద్ధి కమిటీ పేరుతో ఇప్పటికి రెండుసార్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం లో సమావేశం పెట్టి సమయాన్ని వృధా చేశారు తప్ప ఇంకేమైనా చేశారా అని ప్రశ్నించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ట్యాంకు బండ్ నిర్మించి,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే దాన్ని ధ్వంసం చేసిన చరిత్ర నేటి పాలకుల దని కమల్ రాజు విమర్శించారు. నాడు వందల కోట్లు పెట్టి మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ది అని.. నేడు శంకుస్థాపనల పేరుతో కాలం వెల్ల బుచ్చారు తప్ప ఇంకేమి లేదు అని ఆయన అన్నారు. మధిర ప్రజలు అభివృద్ధి చేసిన మా వైపే ఉంటారు తప్ప.. ధ్వంసం చేసిన మీ వైపు ఉండరు అని కమల్ రాజ్ అన్నారు. ఈ సమావేశంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వైవి అప్పారావు, భువనగిరి నారాయణ, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, ధీరావత్ మాధవి, వేల్పుల శివ, అబ్దుల్ కురేష్, చీదిరాళ్ల రాంబాబు, రేడపంగి గోపాల్, స్వామి, ఆరుద్ర కొండ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**మధిర, జనవరి 08 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రావు ఆదేశాల మేర కు మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ గురువారం సాయిబాబా గుడి ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహ మూర్తి, పట్టణ అధ్యక్షులు వంగవేటి రాజశేఖర్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్, జిల్లా పొలిటికల్ చైర్మన్ రంగా హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ళా శ్రీనివాసరావు, మండల కోశాధికారి చేదే రామ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయ అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు, గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, వేములపల్లి శ్రీనివాసరావు, మధిర ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, కేతేపల్లి సురేష్, పబ్బతి రమేష్, కాజా శ్రీనివాసరావు, నంబూరు అయ్యప్ప, గుబ్బా నాగరాజు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మధిర మండలానికి క్యాలెండర్లు పంపించినందు కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఖమ్మం, (జనం సాక్షి) :**
టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గురువారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా పబ్లిక్ హాలిడేస్, ఆప్షనల్ హాలిడేస్ వివరాలను పొందుపరచడం పట్ల అధికారులు ఫోరం నాయకత్వాన్ని అభినందించారు.

**- సభ్యత్వ నమోదు కార్యక్రమం**

క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, వైద్య విధాన పరిషత్ కార్యాలయాల్లో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ఉద్యోగులకు ఉద్యోగులకు మెంబర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవోస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, మెంబర్‌షిప్ ద్వారా యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర నాయకత్వం నిరంతరం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోందని, త్వరలోనే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పి ఆర్ సి, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే సానుకూల నిర్ణయాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ కార్యదర్శి జైపాల్, ఫోరం ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు సి.హెచ్. సైదులు, ఎన్. లావణ్య, పి. శ్రీను, వై. విజయశ్రీ, జి. లక్ష్మీనర్సయ్య, బి. వీరన్న, ఎన్. ఉమ, జి. కృష్ణ, ఆర్. ఎన్. ప్రసాద్, బి. పద్మ, ఎ. సుజాత, ఎం. పద్మావతి, బి. మంగిలాల్, కె. నాగేశ్వర రావు, ఎం. శివ కుమార్, డి. దుర్గాప్రసాద్, బి. జయశ్రీ, ఎస్. శ్యామల తదితరులు పాల్గొన్నారు.




## ఎడ్లబంజర్ లో ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం ఏర్పాటు

**పెనుబల్లి, జనవరి 8 (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం ఎడ్లబంజర్ లో గురువారం పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎ న్.ఎస్ ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం ఏడు రోజులు జరుగుతుందని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగు రత్నాకర్ తెలియజేశారు. దీనిలో భాగంగా పరిసరాల ను శుభ్రం చేయడం. మురుగు కాలువలను శుభ్రం చేయడం. డ్రగ్స్ మీద అవేర్నెస్ కల్పించడం. బాల్య వివాహాల మీద అవగాహన కల్పించడం. ప్రత్యేక వైద్య పరీక్షలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్రాజిని రాంబాబు ఉప సర్పంచ్ ఎడ్ల సుబ్బారావు, కాలేజ్ ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగేశ్వర రావు, ప్రవీణ్ కుమార్, కనకారావు, దుర్గ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి గొంతులో పడి వ్యక్తి మృతి

**టేకులపల్లి,జనవరి 8(జనంసాక్షి):**
ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి గుంతలో పడి అక్కడికక్కడే ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు టేకులపల్లి మండలంలోని బోడు కొత్తగూడెం గ్రామానికి చెందిన గొగ్గల రాజు (35) బుధవారం రాత్రి కొత్తగూడెం నుండి బర్లగూడెం బయలుదేరాడు. ఒడ్డుగూడెం దాటిన తర్వాత జామాయిల్ తోట సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గల గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం ఉదయం రోడ్డున వెళ్తున్న వారు గమనించి బోడు పోలీసులకు సమాచారం అందించారు. బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మల్లారం గ్రామపంచాయతీ
## సిపిఐ వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం

**మధిర, జనవరి 08 (జనంసాక్షి):**
మల్లారం గ్రామ పంచాయతీ లో ఆఫీస్ మల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు సిపిఐ పార్టీ 1,2,6,7 వార్డులు నాలుగు వార్డులు విజయం సాధించిన సందర్భంగా ముందుగ మల్లారం సిపిఐ మాజీ గ్రామ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ మచ్చ హనుమంతరావు స్థూపానికి సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీటీసీ అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరావు విగ్రహానికి నివాళులర్పించి అనంతరం పంచాయతీ ఆఫీసులో 1 వార్డు మెంబర్ అరిగల స్వప్న 2 వార్డ్ మెంబర్ మందడపు వెంకటేశ్వరరావు 6 యంగ్రాతి కుటుంబరావు 7 యర్రా నాగుల చిన్న నాగమణి× ల ను పంచాయతీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి కాంగ్రెస్ మండల నాయకులు కరివేద రాంబాబు మల్లారం మాజీ సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్ మాజీ వార్డ్ నెంబర్ మచ్చ పద్మ ఒతిబట ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ సిపిఐ మండల నాయకులు మచ్చ వెంకటేశ్వరావు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పరుచూరి రాము కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు గ్రామ శాఖ నాయకులు కొంగర మురళి కృష్ణ మచ్చ రంగారావు మందడపు నాగేశ్వరరావు కొంగర పెద్ద పుల్లారావు ఎర్ర నాగుల శివయ్య బట్ట కృష్ణారావు ఏరానాగుల మురళి గొల్లమందుల ప్రభాకర్ అరిగల రత్తయ్య దాసరి ప్రకాశ్రావు అరిగిలా రామారావు మందడపు కృష్ణారావు ఎర్ర నాగుల సైదులు అరిగల రవి సంపసాల సాయి అరెగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర సేంద్రియ సాగు క్షేత్రాన్ని సందర్శించిన రైతుల బృందం

**గరిడేపల్లి, జనవరి 8 (జనంసాక్షి):** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజున రైతుల బృందం సిరిపురం గ్రామం, నడిగూడెం మండలంలో సమీకృత సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేసినట్లు కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.సిరిపురం గ్రామ రైతు వశీకర్ల శేషు కుమార్ స 1.5 ఎకరంలో సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ ఉద్యాన పంటలు గొర్రెలు నాటు కోళ్ల పెంపకం గడ్డిజాతి పంటలు పండ్ల తోటలలో సమగ్ర సేంద్రీయ వ్యవసాయ విధానాలను పాటించి రైతులకు ఆదాయాన్ని పెంచే విధానాన్ని రైతులకు వివరించడం జరిగింది. కేవికే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ పాల్గొని జీవామృతం ఘన జీవామృతం వేస్ట్ డీకంపోజర్ వర్మి కంపోస్ట్ తయారుచేసుకొని వాడటం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోని భూసార పెంచుకోవచ్చని ప్రాక్టికల్ గా తయారు చేసి తెలియజేశారు. సేంద్రీయ పద్ధతిలో వివిధ రకాల కషాయలు అగ్నిస్త్రం, దశపర్ణి కషాయలు, నీమాస్త్రం తయారీ చేసి వాటి ఎలా చీడపిడలని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, పి.అక్షిత్ సాయి, అభ్యుదయ సేంద్రియ రైతు శేషు కుమార్ , సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపయ్య 45 మంది రైతులు పాల్గొన్నారు.




## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

### సౌకర్యాల అభివృద్ధికి చర్యలు ప్రారంభం



**హాలియా, జనవరి 8 జనంసాక్షి:** గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని సర్పంచ్ పేర్ల వసుమతి?రవి తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొరివేని గూడెం, పాత కొరివేని గూడెం ప్రాంతాల్లో గత కొన్నినెలలుగా దెబ్బతిన్న వీధి స్తంభాల లైట్లను పరిశీలించి, 8 వార్డులలో కొత్తవిగా స్తంభాల వారీగా వైరింగ్, వీధి లైట్ల అమరిక చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంకెక్కడైనా వీధి లైట్లు రాకపోయినా లేదా ఇతర సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య దంపతులకు మున్నూరుకాపు సంఘం సన్మానం

గరిడేపల్లి, జనవరి 8 (జనంసాక్షి):
నూతనగా ఏర్పడిన గానుగబండ గ్రామ సర్పంచ్ అయిన కడియాల పద్మ అప్పయ్య దంపతులను గరిడేపల్లి మండలానికి చెందిన కల్మలచెర్వు గంగానగరం కి చెందిన మున్నూరుకాపు సంఘం సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆకుల పుల్లయ్య, దాసరి లక్ష్మయ్య, దాసరి వెంకటయ్య,దాసరి శ్రీను ,పోలీబోయిన ధనమూర్తి, కంబాలపెల్లి వెంకటనారాయణ, కొండేటి రామక్రిష్ణ ,పోలెబోయిన నరసయ్య ,ఎడవెల్లి మురళి, పూనమ్ రాములు ,పందిరి బాలకృష్ణ ,పందిరి నాగయ్య, చింతకాయల విజయ్, పందిరి సైదయ్య ,పందిరి చంద్రయ్య, పందిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి ఎంపిడిఓ స్వర్ణలత

**కొండమల్లేపల్లి, జనవరి 8 (జనంసాక్షి):**
ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి, పచ్చదనం పరిశుభ్రతకు కృషి చేయాలని ఎంపిడిఓ స్వర్ణలత అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ సర్పంచ్ రమావత్ తులసిరామ్ నాయక్ నూతన సంవత్సర, సర్పంచుగా మొదటిసారి ఎంపిడిఓ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఎంపిడిఓ స్వర్ణలతను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. వారివెంట సూపరిండెంట్ విజయ, సీనియర్ అసిస్టెంట్ వినోద్ రెడ్డి, ఏపీఓ రామచంద్రనాయక్, వెంకటేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నేరేడుచర్ల (జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మిక సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం నేరేడుచర్ల పట్టణంలో గౌరవ అధ్యక్షుడు పారేపల్లి శేఖర్ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ప్రచురించడం ఎంతో గర్వకారణన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ సామాజిక భద్రత, పెన్షన్,ప్రమాద బీమా కల్పించాలన్నారు.వెల్ఫేర్ బోర్డును బలోపితం చేసి పెండింగ్ లో ఉన్న సంక్షేమ పథకాలను వెంటనే అందించాలన్నారు. కార్మికుల నమోదు ప్రక్రియను సరిచేసి, ఆన్లైన్ లోపాల వల్ల లబ్ధిదారులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలన్నారు. కార్మికులంతా ప్రతి సంవత్సరం సభ్యత్వాలు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,కోశాధికారి గుంజా రవీందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొదమ గుండ్ల నాగేష్, సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చల కట్ట సోమేశ్వరాలయం రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు



**భువనగిరి, జనవరి 08 (జనంసాక్షి)** భువనగిరి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం రోడ్డు విస్తరణ పనుల శంకుస్థాపన ఈరోజు భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది. పచ్చల కట్ట సోమేశ్వరాలయం ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఎంతో పురాతన ప్రసిద్ధి చెందిన పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వేలాదిమంది భక్తులు దర్శించుకునే ఆలయానికి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు తెలపడంతో హెచ్ఎండిఏ నిధులు కేటాయించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆలయాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రామలింగం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవి కుమార్,కుక్కదువ్వు సోమయ్య , కూర వెంకటేష్, మంగ ప్రవీణ్, దర్గాయి హరి ప్రసాద్, దేవరకొండ నరసింహ చారి, గుర్రాల శ్రీనివాస్ జంగిటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, గురుకుల పాఠశాలలను పరిశీలించిన డీఈవో..

### విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, సామాజిక అవగాహనపై సూచనలు



**హాలియా, జనవరి 8 జనం సాక్షి:**
హాలియా మండల కేంద్రంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సందర్శించారు.
ఈ సందర్భంగా పాఠశాల స్టోర్‌రూములు, వంటగది, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా తరగతి గదుల్లో విషయ బోధనను పరిశీలించి విద్యార్థినులతో సంభాషించారు.
తరువాత విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, సామాజిక అవగాహనపై సూచనలు అందించారు. పాఠశాలలో అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీను, కేజీబీవీ ఎస్ఓ హైమావతి, పాఠశాల ప్రిన్సిపాల్ లలిత పాల్గొన్నారు.

## ఆకాంక్షలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**హాలియా. జనంసాక్షి జనవరి 8**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో గురువారం ముందస్తు ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించినారు.ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినుల మాతృమూర్తులు ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రంగులతో ముగ్గులు వేసి తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులను అలంకరించారు. అనంతరం గెలుపొందిన మాతృమూర్తులకు కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.మొదటి బహుమతి రూ. 5116 లు ద్వితీయ బహుమతి రూ.3116 లు తృతీయ బహుమతి రూ.1116 కన్సోలేషన్ బహుమతి రూ.516 లు ఇద్దరికీ ముగ్గుల పోటీలలో పాల్గొన్నా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కరీం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సును వెంటనే పునరుద్ధరించాలని ఎడిసి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం

## సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్

**గరిడేపల్లి, జనవరి 8 (జనంసాక్షి):** సూర్యాపేట డిపో నుండి గరిడేపల్లి మీదుగా అబ్బిరెడి గూడెం, సుభాష్ నగర్, లక్ష్మీపురం, సర్వారం, లింగగిరి మీదుగా మఠంపల్లి నైట్ ఆల్ట్ ఉండి తెల్లారి ఉదయం ఆరు గంటలకు బయలుదేరి గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బస్సు సర్వీసు గతంలో నడిచేదని గత రెండు సంవత్సరాలుగా సర్వీసు బంద్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ గురువారం సూర్యాపేట లోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆర్టీసీ జనరల్ ఎడిసి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన గత రెండు సంవత్సరాల క్రితం నుండి బస్సు సర్వీసు బందు కావడంతో ఆయా గ్రామాల గుండా రోజు వారిగా ప్రయాణం చేసే ప్రయాణికులు విద్యార్థులు వివిధ పనుల కోసం సూర్యాపేట కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు సూర్యాపేట పట్టణానికి వివిధ అవసరాల రీత్యా వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే ఈ రూట్ లో తిరిగి బస్సు సర్వీసును ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా గరిడేపల్లి నుండి గడ్డిపల్లి మోడల్ స్కూల్ కి వచ్చే విద్యార్థులు బస్సు సర్వీసు లేకపోవడంతో 11 కిలోమీటర్లు నడిచి వెళుతున్నారని మార్గమధ్యంలో కోతుల వల్ల అనేకమంది విద్యార్థులు గాయాల పాలయ్యారని తక్షణమే ఆర్టీసీ అధికారులు జోక్యం చేసుకొని



ఆర్టీసీ బస్ సర్వీసును ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, జి ఎం పి ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు వీరబోయిన రవి, సిఐటియు జిల్లా నాయకులు నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం పంపిణి

## ఘనంగా సీమంతం, అన్నప్రాసన వేడుకలు

**కారేపల్లి,జనవరి 08(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలల్లో గురువారం ఫ్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫాం లను అందజేశారు. పోలంపల్లి, వెంకిట్యా తండా, మొట్లగూడెం, పంతులానాయక్‌తండా చీమలపాడు కేంద్రాలలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్‌లు ధారావత్ హేమలతబాలాజీ, బానోత్ భూలి, పొందుగు పెంటయ్య, బానోత్ ప్రియాంకకుమార్, మాలోత్ లలిత లు చిన్నారులకు యూనిఫాం అందజేశారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను సాంప్రదాయకంగా నిర్వహించారు. ఈసందర్బంగా పోషకాహారంఆవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు తాటి రామారావు, దొనకొండ సునిత, గుజ్జర్లపుడి స్వాతి, సూపర్‌వైజర్లు, మోకాళ్ల రమణ, రాధా, గీతాబాయి, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు పాల్గన్నారు.



# హామీ ఇచ్చారు-అమలు చేశారు

**కనగల్లు, జనవరి 8 (జనం సాక్షి)** గత నెల రోజుల క్రితం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కనగల్లు గ్రామ కేంద్రంలోని జంగాల కులస్తుల కాలనీలో నీటి ఎద్దడి ఉందని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నర్సింగ్ మురళీధర్ గౌడ్ దృష్టికి కాలనీ వాసు లుతీసుకెళ్లారు. ఎన్నికలలో సర్పంచిగా గెలిచిన మురళీధర్ గౌడ్ తన హామీని నిలబెట్టుకోవడం కోసం గురువారం కాలనీలో నీట సరఫరా పైపులను అమర్చడానికి పనులను ప్రారంభించి నీటి సమస్యనుతీర్చి తన హామీని అమలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగ్ సునీత కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ మండల చంద్రయ్య, ఎండి కరీముల్లా, ఎ. కృష్ణయ్య, సింగం పెద్దలు, రమేష్, వార్డు సభ్యులు కాలనీవాసులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ సయ్యద్ మియా

**గుర్రంపోడు జనవరి 08 (జనంసాక్షి)** గుర్రంపోడు మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రామాంజిరెడ్డి అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం తీవ్రగ్భ్రాంతికి లోనైంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం రోజున రామాంజిరెడ్డి నివాసానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెబుతూ, తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన రామాంజిరెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఇలాంటి కష్టసమయంలో ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని మాజీ సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల లాలయ్య, లింగారెడ్డి వెంకట్ రెడ్డి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## ఎస్టీయు డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ వెంకటేశ్వర్లు

**మునగాల(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గురువారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026 డైరీని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆ



సంఘ వాల్ క్యాలెండర్, టేబుల్ పోస్టర్ ను ముకుందాపురం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.శోభన్ బాబు , నేలమర్రి కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఎంఈఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లను ఎస్టీయు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయు మండల అధ్యక్షులు సత్తూరి బిక్షం మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరారు. బకాయిలో ఉన్న ఆరు డీఏలను,పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఎర్ర అంజన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.అరుణ్ కుమార్, కంచుగంటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి జి.సుదర్శన్,శిరీష, శ్రీరామ్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహారుద్ర యాగానికి దేవరకొండ ఎమ్మెల్యే గారికి ఆహ్వానం..

## శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ఆహ్వానించిన రవన్న..

**నాంపల్లి మండలం (జనంసాక్షి)** ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు మహా చండీ యాగ ఆహ్వాన పత్రికను దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్



గారికి అందచేసి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని రాగన్న గూడా లో శ్రీ శ్రీ రేణుక రాజ రాజేశ్వరి పీఠం సాగర్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ గారి సమక్షంలో జనవరి 28 తారీకు నుండి ఫిబ్రవరి 1 వ తారీకు వరకు జరుగు మహారుద్ర సహిత సహస్ర చండీ మహా యాగానికి నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు , దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ గారిని కలిసి చండీ యాగానికి ఆహ్వానించారు. వీరితో పాటు కోన్ రెడ్డి ఏడుకొండలు, ఎస్ సంతోష్ రెడ్డి ఉన్నారు.

# మహిళలకు అనువైన చీరలు అందించిన ఘనత కాంగ్రెస్ సొంతం

## ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ



**చౌటుప్పల్ జనవరి 7(జనంసాక్షి)** మహిళల హుందాతనాన్ని పెంచే విధంగా ఖరీదైన చీరలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సొంతమని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందించిన చీరలను చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించి వారి చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ కార్డుకు నోచుకోని కుటుంబాలకు రేషన్ కార్డులను అందించడం, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ అందించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ కొండల్, జంగం వెంకటమ్మ అంజయ్య, మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివోఏ సంతోష, అంగన్ వాడి పూదరి పారిజాత, ఎంగలి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చౌటుప్పల్ జనవరి 8(జనంసాక్షి)** ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వాములవారి లింగోటం గ్రామసర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ అన్నారు. ఉపసర్పంచ్ బాతరాజు ధనుంజయ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో గత వారం రోజులుగా సాగుతున్న గ్రామ పారిశుద్ధ్య వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ పరిశుభ్రతతో, ఆరోగ్యంగా జీవించాలనే సంకల్పంతో ఈ వారోత్సవాలను చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిని శుభ్రం చేయడంతో పాటు,డ్రైనేజీల నిర్వహణ,పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపట్టామన్నారు. పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బాతరాజు పద్మ, ఉప్పు వీరేశం, పిట్టల శోభా, బాతరాజు లింగస్వామి, పల్చం శంకరయ్య, చేన్నగొని



సుశీల,తూర్పింటి సుజాత,చేగురీ లింగస్వామి,రాధారపు సత్తయ్య,పంచాయతీ సెక్రటరీ, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, మాజీ ఎంపీటీసీ బాతరాజు నాగయ్య,ఆకుల శంకరయ్య, చెన్నగోని వెంకటేష్, ఆదర్శ రైతు తూర్పుంటి యాదయ్య,మాజీ వార్డు సభ్యులు జ్యోతి లింగస్వామి, వనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.